నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి



నవతెలంగాణ- కేతెపల్లి

విత్తన డీలర్లు రైతులకు న్యాయమైన విత్తనాలు సరఫరా చేయాలని మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు అన్నారు. మండలకేంద్రంలో బుధవారం ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత సీజన్లో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం, ఏఈఓ పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

గురువారం | జూన్ 20, 2024 | www.navatelangana.com

కొమ్ము యాదయ్యకు నివాళులు


నవతెలంగాణ- నార్కట్‌పల్లి



మండలకేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అక్కెనపల్లి మాజీ ఎంపీటీసీ కొమ్ము యాదయ్య చిత్ర పటానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు దైద రవీందర్ బుధవారం నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను కొనియాడుతూ, వారితో ఉన్న సన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు శిరబోయిన రాజు యాదవ్,వంశీ, వడేపల్లి నర్సింహ, కార్యకర్తలు పాల్గొన్నారు.



- విద్యాసంస్థల అక్రమ బాగోతం
- అనుమతి లేకుండా అడ్డగోలు అడ్మిషన్లు
- సెప్టెంబర్ వరకు అనుమతి ఇవ్వడం బోర్డుకి అలవాటే
- ఇది మాకు అలవాటేనంటున్న కళాశాల యాజమాన్యాలు
- పట్టనట్టుగా ఉంటున్న అధికారులు
- విజిలెన్స్ దాడులు నిర్వహించాలని విద్యార్థి సంఘాల డిమాండ్



ఇంటర్ ప్రవేశాలు

విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఇంటర్మీడియట్ అన్నది ఎంతో ముఖ్యమైన మజిలీ.. ఈ మజిలీ దగ్గరే విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తు నిర్మితం అవుతుంది. ఇక్కడి నుండే విద్యార్థుల భవిష్యత్తు విద్యా ప్రణాళిక మొదలవుతుంది. ఉన్నతమైన డాక్టర్లుగా.. ఇంజనీర్లుగా.. ప్రొఫెషనల్ గా మారడానికి ఇంటర్మీడియట్ విద్య ప్రామాణికంగా మారుతుంది. ఇంటర్‌ను బేస్ చేసుకుని ఎన్నెన్నో ఎంట్రన్స్ ఎగ్జామ్స్ నిర్వహణ జరుగుతుంది. ఏ విద్యార్థి అయినా ఈ మజిలీలో పొరపాటు చేస్తే భవిష్యత్తు అంధకారమవుతుంది. అంతటి ప్రాముఖ్యత కలిగిన ఇంటర్ విద్యను జిల్లాలో కొందరు అనుమతులు లేకుండా విద్యాసంస్థలను నడుపుతూ విద్యను వ్యాపారంగా మార్చేస్తూ.. స్వలాభం కోసం లక్షలు గడిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు.

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల ఉదాసీనత వైఖరి వల్ల జిల్లాలో పలు జూనియర్ కళాశాలలు అనుమతి లేకుండానే అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయి. అనుమతిలేని కాలేజీలలో యాజమాన్యాలు అడ్మిషన్లు నిర్వహిస్తున్న డీఐఈఓ ఇదేమి తనకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 136 ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయి. ప్రయివేటు కళాశాల ఏర్పాటు చేసేందుకు బోర్డు నిబంధనల ప్రకారం యాజమాన్యం సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. కానీ నిబంధన ప్రకారం కావాల్సిన ధ్రువీకరణ పత్రాలను సమర్పించకుండానే కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.

అనుమతులు లేనివి ఎనిమిది. : నల్లగొండ జిల్లాలో అధికారికంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఇచ్చిన లెక్కల ప్రకారం అనుమతి లేని కళాశాలలు 8 ఉన్నాయి. అందులో దేవరకొండలో 4, చిట్యాల 1, నల్లగొండ 1, హాలియాలో 1, త్రిపురారంలో 1 ఉన్నట్లు చెప్పారు.

అనుమతి లేకుండా.. షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్వహణ

దేవరకొండ నియోజకవర్గం లోనే అధికంగా అనుమతి లేని జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయి. డిఐఈవో చెప్పిన లెక్కల ప్రకారం జిల్లాలో 8 జూనియర్ కళాశాలలు అనుమతి లేకుండా నడుస్తున్నాయి. దేవరకొండ పట్టణంలో సత్యసాయి జూనియర్ కళాశాల, భవిత జూనియర్ కళాశాల, గాయత్రి ఒకేషనల్ జూనియర్ కళాశాల, కొండమల్లేపల్లి పట్టణంలో సాయి ప్రకర్ష ఒకేషనల్ జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయి. ఇవి కాక చిట్యాల, నల్లగొండ పట్టణాలలో కూడా అనుమతి లేకుండా జూనియర్ కళాశాలలు బాహాటంగా నడుస్తున్నాయి. అయితే దేవరకొండ పట్టణంలోని సత్యసాయి జూనియర్ కళాశాల ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా అడ్మిషన్లు నిర్వహిస్తోందని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న ఈ భవనానికి ప్రతి సంవత్సరం అధికారులు అనుమతి ఇవ్వకుండా విద్యార్థులు ఫీజు కట్టే సమయంలో ముడుపులు తీసుకొని అనుమతులు ఇస్తున్నారని పేర్కొంటున్నారు. ఈ కళాశాలలో ఫైర్ సేఫ్టీ, పొల్యూషన్ అనుమతి ఇచ్చే పరిస్థితి లేదని, కింద షాపింగ్ కాంప్లెక్స్ పైన గృహాల సముదాయం, ఏ కాంప్లెక్స్ లో ఫంక్షన్ హాల్ ఉండడంతో నిబంధనల ప్రకారం ఈ కళాశాలకు అనుమతి ఇవ్వడం సాధ్యం కాదని, అయినా ఇంటర్మీడియట్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

నాలుగైదు సంవత్సరాలుగా విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టే చివరి తేదీ వరకు మరుసటి సంవత్సరం నిబంధనల ప్రకారం ఫైర్ సేఫ్టీ, పొల్యూషన్ సర్టిఫికెట్లను జతచేస్తామని బోర్డు అధికారులకు లెటర్ ఇచ్చి అనుమతులను తెచ్చుకుంటున్నారు. కానీ యాజమాన్యం ఏ సంవత్సరం కూడా ఇచ్చిన హామీ మేరకు ఫైర్ సేఫ్టీని ఏర్పాటు చేయడం లేదు. ఒకే భవనంలో జూనియర్ కాలేజీని, డిగ్రీ కాలేజీని నిర్వహిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవడమే కాకుండా అందుకు సహకరిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని విద్యావేత్తలు విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

మాయాజాలం...

ఇంటర్ ప్రవేశాలపై కళాశాలల యాజమాన్యాలు మాయాజాలం ప్రదర్శిస్తున్నాయి. అఫిలియేషన్(అనుమతి) లేకున్నా తమ కళాశాలలో చేరాలంటూ విద్యార్థులపై ప్రలోభాలు, ఒత్తిడి తెస్తున్నాయి. విద్యార్థి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు లేకుండానే అడ్మిషన్లు చేపడుతున్నాయి. జిల్లాలో 51 ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలు ఉన్నాయి. అఫిలియేషన్(కళాశాల గుర్తింపు) పొందాలంటే ఆట స్థలం, అగ్నిమాపక అనుమతులు, కాలుష్యం, భవన పటిష్టత, ట్రాఫిక్, తదితర ధ్రువీకరణ పత్రాలు అవసరం. బోధకులు, సిబ్బంది, వివరాలన్నీ ఉంటేనే అనుబంధ గుర్తింపు లభిస్తాయి. కళాశాలల్లో అన్ని సౌకర్యాలుంటేనే అనుమతులు ఇస్తారు. ఇందులో ఏ ధ్రువీకరణ పత్రం లేకపోయినా అధికారులు గుర్తింపు సిఫారసు చేయరు. ఒకచోట బోధన చేస్తున్న అధ్యాపకులు, మరోచోట పనిచేయడానికి అవకాశం ఉండదు. అనుమతులు పొందిన వారే కళాశాలలు నిర్వహించాల్సి ఉంటుంది.

రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి

దస్రు నాయక్ (జిల్లా ఇంటర్మీడియట్ అధికారి)

నల్లగొండ జిల్లాలోనే కాదు. రాష్ట్రవ్యాప్తంగా చాలా జూనియర్ కళాశాలలు అనుమతి లేకుండా నడుస్తున్నాయి. విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టేనాటికి బోర్డు అనుమతి ఇవ్వడం సాధారణమే. నల్లగొండ జిల్లాల్లో 8 కళాశాలలు అనుమతి లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్న మాట వాస్తవమే. హైదరాబాదులో కూడా షాపింగ్ కాంప్లెక్స్ లలో కళాశాలలు నిర్వహిస్తున్నారు.కమిషనర్ ఆదేశాలు ఇస్తేనే చర్యలు తీసుకునే అవకాశముంటుంది.

విధుల్లో చేరిన మూడో రోజే..
కొరడా ఝుళిపించిన కలెక్టర్

- ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ
- డబ్బులు వసూలు చేస్తున్నందుకు ఇద్దరు వార్డు బాయ్స్ సస్పెన్షన్
- విధులకు గైర్హాజరైతే చర్యలు తీసుకుంటామని డ్యూటీ డాక్టర్లకు హెచ్చరిక

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సి.నారాయణరెడ్డి విధుల్లో చేరిన మూడో రోజే కొరడా ఝుళిపించారు.ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి, వార్డులో రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నందుకు ఇద్దరు వార్డు బాయ్స్‌ను సస్పెన్షన్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమర్జెన్సీ, ఐసీయూ, పాలియేటివ్ కేర్, మేల్, ఫీమేల్ వార్డులు, సర్జికల్,పోస్ట్ ఆపరేటివ్ వార్డు, ఎంసిహెచ్ వార్డులన్నింటిని కలియతిరిగారు. ఆయా వార్డుల్లో రోగుల బంధువులతో ముఖాముఖి మాట్లాడి వారి పేషంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని? 5 రూపాయల భోజనం ఇస్తున్నారా ? లేదా? తాగునీరు ఎలా ఉంది ? టాయిలెట్లు బాగున్నాయా? ఎక్కడ పడుకుంటున్నారని ? అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. మేల్ సర్జికల్ వార్డులో ప్రతి పనికి డబ్బులు అడుగుతున్నారని రోగుల సహాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ తీవ్రంగా స్పందిస్తూ కేవలం పేదలు మాత్రమే ప్రభుత్వాసుపత్రికి వస్తారని, ఆపదతో ఆసుపత్రికి వస్తే డబ్బులు అడుగుతారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ డబ్బులు అడిగిన ఇద్దరు వార్డ్ బాయ్‌లను సస్పెండ్ చేశారు. డ్యూటీ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఆయా వార్డులు, షిఫ్ట్ లవారీగా పనిచేసే వారి వివరాలను ఆస్పత్రి సూపరింటిండెంట్‌ను అడిగి. హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. డ్యూటీ డాక్టర్లు డ్యూటీ సమయంలో ఆస్పత్రిలోనే అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని, అందుబాటులో లేనట్లయితే వారిపై గట్టి చర్యలు తీసుకోవడమే కాకుండా, ఒకవేళ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నట్లయితే తొలగించడానికి సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. పని చేస్తేనే ఆసుపత్రిలో ఉండాలని, లేకుంటే ఉద్యోగం వదిలి వెళ్లిపోయినా తమకు ఎలాంటి ఇబ్బంది లేదని హెచ్చరించారు. పారిశుధ్య సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆసుపత్రిలో మొత్తం ఎంతమంది పారిశుధ్య కార్మికులు ఉన్నారని ? ఆయా అవార్డుల్లో ఎన్నిసార్లు శుభ్రం చేస్తున్నారని అడిగారు. పారిశుధ్య సిబ్బంది కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ అన్ని వార్డులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, లేనట్లయితే కాంట్రాక్టును రద్దు చేస్తామని హెచ్చరించారు. పారిశుధ్య సిబ్బంది లేదా ఇతర సిబ్బంది రోగుల నుండి డబ్బులు అడుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే జీతం నిలిపివేస్తామని, రోగులను, సహాయకులను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాతా శిశు ఆరోగ్య విభాగాన్ని తనిఖీ చేసి ఇప్పటివరకు నిర్వహించిన ప్రసవాలు,సాధారణ ప్రసవాలు, ఆపరేషన్ ద్వారా జరిగిన ప్రసవాల సంఖ్య ను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ నిత్యానంద్, ఆర్ఎంఓ ప్రశాంత్, డ్యూటీ డాక్టర్లు, ఉన్నారు.



నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈలు కె. వెంకటరెడ్డి, ఎస్. వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 8గంటల నుండి 10 గంటల వరకు మిర్యాలగూడ టౌన్ సబ్ స్టేషన్లో రిపేర్‌లు చేయడం కోసం కరెంట్ సప్లై నిలిపివేస్తున్నట్లు తెలిపారు. టౌన్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న వినోబానగర్, రెడ్డి కాలనీ, అశోక్ నగర్, ముత్తిరెడ్డి కుంట, సుందర్ నగర్, డాక్టర్స్ కాలనీ, ఇస్లాంపురం,గాంధీనగర్, షాబునగర్, తాళ్ల గడ్డ, విద్యానగర్, బంగారిగడ్డ, సీతారాంపురం, శాంతినగర్ లకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు. గృహ, వాణిజ్య వినియోగదారులు, ప్రజలు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు.

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి ఆర్థిక భరోసా



- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ -దేవరకొండ

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి ఆర్థిక భరోసాని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గంలోని చింతపల్లి మండలానికి చెందిన 33 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.గతంలో రైతుబంధు పేరిట రైతుల ఖాతాలో ప్రతి ఎకరానికి 5 వేలు జమ చేసేవారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఎకరానికి రూ.7500 చొప్పున సంవత్సరానికి రూ.15000 రైతుల ఖాతాలో జమ చేయబోతున్నట్లు తెలిపారు .ఆరు గ్యారెంటీ పథకాన్ని దరఖాస్తు చేసుకుని వారు ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, వైస్ ఎంపీపీ యాది గౌడ్, హరి నాయక్, సంజీవ రెడ్డి,చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి,ఎరుకల వెంకటయ్య గౌడ్, దాసరి శ్రీనివాస్, జితేందర్ రెడ్డి, గుణమోని కొండల్, ఎంపీటీసీ కంబాల పల్లి యాదయ్య,చెట్టుపల్లి రాములు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బుక్స్‌అమ్ముతున్న పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -దేవరకొండ

బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అధికారులను కోరారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వ నిబంధన విరుద్ధంగా ప్రయివేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, టై బెల్ట్ లు అమ్ముతూ పేద విద్యార్థులను దోచుకుంటున్నారని ఆరోపించారు. జీవో నెంబర్ 1 ప్రకారం అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలనికోరారు.ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రయివేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి ఆయన డిమాండ్ చేశారు.

ప్రధాన న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సి. నారాయణ రెడ్డి బుధవారం జిల్లా కోర్టులోని ప్రధానా న్యాయమూర్తి చాంబర్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చాన్ని అందజేశారు.



రైతు భరోసా పథకంపై స్పష్టత ఇవ్వండి

- ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయండి
- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- నకిరేకల్



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం పై స్పష్టత ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం మీద ఉన్న సోయి రైతు భరోసా విధివిధానాల రూపకల్పనపై లేదన్నారు. ఏడు నెలల నుండి ముఖ్యమంత్రి ,మంత్రులకు తీరిక లేకుండా ఉన్నదా... అని ఆయన ప్రశ్నించారు. ఏ పథకం గురించి అడిగినా ముఖ్యమంత్రి మంత్రులు స్పందించే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం రైతు భరోసా కు విధివిధానాలు ఎన్ని ఎకరాలకు పరిమితం చేయాలని మల్ల గుల్లాలు పడుతున్న ప్రభుత్వం ఎన్నికల హామీల్లో రైతు భరోసాను పరిమితం చేస్తామని, సమీక్ష చేస్తామని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. రైతు భరోసా కు నేటికీ దిక్కు లేదని, కౌలు రైతుల ఊసే లేదన్నారు. రైతు కూలీలను పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే క్యాబినెట్ బేటి ఏర్పాటు చేసి రైతు భరోసా పై తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అబద్ధపు హామీలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర రైతాంగాన్ని నిలువునా ముంచుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికలలో రైతులకు, ఇతర వర్గాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, నకిరేకల్ మండల పార్టీ అధ్యక్షుడు నవీన్ రావు, కేతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి, నడికుడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం ప్రజావాణి

నవతెలంగాణ- కేతెపల్లి

ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించనున్నామని మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణకు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24న సోమవారం నుండి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం గ్రీవెన్స్ సెల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. మండల స్థాయి అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొని అర్జీలు స్వీకరించి రశీద్ కూడా ఇవ్వనున్నట్టు తెలిపారు. దరఖాస్తులను 15 రోజుల్లో పరిష్కరించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎస్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసరావు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు .

భవిష్యత్తు తరానికి మార్గదర్శకుడు రాహుల్ గాంధీ

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ- నకిరేకల్

భవిష్యత్ తరానికి మార్గదర్శకుడు రాహుల్ గాంధీ అని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు బుధవారం స్థానిక పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ అన్ని ప్రగతిశీల భవిష్యత్తు వైపు నడిపించగలిగే నాయకులు రాహుల్ గాంధీని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాహుల్ గాంధీ దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజా నాయకుడని కొనియాడారు. భారత్ జూడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల సమస్యలను తెలుసుకొని కులం మతం అంటూ దేశాన్ని విభజించి పాలిస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ఎండగట్టాడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, చెవు గొని శ్రీను, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ నాయకులు దాసరి రాజేందర్, కందాల భిక్షం రెడ్డి, బానోతు వెంకన్న, జీ. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను బుధవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల సమక్షంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిట్యాల టౌన్ : పట్టణంలోని కనకదుర్గ సెంటర్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు కేక్ కట్ చేశారు . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ , నాయకులు ఏనుగు అంజిరెడ్డి, మేడిశెట్టి ఉమాశంకర్ ,ఏళ్ల చంద్రశేఖర్, రేముడాల మధు, బూరుగు కృష్ణయ్య, జిట్ట చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్

శాలిగౌరారం : రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి కొమురయ్య , గూని వెంకటయ్య, ఎంపీటీసీ నక్క శంకరమ్మ మల్లేష్, మాజీ సర్పంచ్ ఇంతియాజ్, వేముల గోపీనాథ్, నిమ్మల కృష్ణ ,భూపతి అంజయ్య,చింత ధనంజయ నరేష్,పాకాల సతీష్, గిరి,రమేష్,బందెల శ్రీను,తోటకూరి పరుశరాములు ,విజయ్ పాల్గొన్నారు.

దేవరకొండ : భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నటువంటి యువనేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా బుధవారం పట్టణంలోని మహాలక్ష్మి వృద్ధ మహిళా మండలి వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలునాయక్ నివాసం లో కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలోనియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడైనటువంటి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరు వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ రమావత్ జగన్ నాయక్, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, ఇస్లావత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచులు అందుగుల ముత్యాలు, రాములు నాయక్, రాము నాయక్, భీమ్ సింగ్ నాయక్ , కోట్ల జగదీష్, ఉపసర్పంచ్ గంధం సురేష్, ఏ కుల సురేష్ ,మంగ్యా నాయక్ , బొడిగ శంకర్ గౌడ్, లాలు నాయక్, కొడిదాల వెంకటయ్య, సుధాకర్, శ్రీను పాల్గొన్నారు.



మిర్యాలగూడ

మిర్యాలగూడ : రాహుల్‌గాంధీ జన్మదినంను పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఏరియా హాస్పిటల్ లో పేషెంట్స్ కు పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగాడీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిక్షణం పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. అకుంఠిత దీక్షతో పాదయాత్రలు చేసి దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట నిలబెట్టారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్ దే అన్నారు.రాహుల్ గాంధీ పిలుపు ను విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి,గంధం రామకృష్ణ, జలంధర్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, సికిందర్, బలగురి శీను, అబ్దుల్లా, విష్ణు, అనిల్, చక్రి, ఇరుగు మధు, అవుట శీను, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన కబీరుదాసు ఆరోగ్యం బాగాలేదని ఎవరైనా ఆర్థిక సహాయం చేయాలనీ పలు సామాజిక మాధ్యమాలలో వచ్చిన ప్రకటనకు స్పందించిన కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరి వెంకటాచారి రూ.5 వేల ఆర్థిక సహాయం బుధవారం అందించారు. అంతేకాకుండా వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం అందించిన రేపూరి వెంకటాచారిని పలువురు అభినందించారు. వారి వెంట గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకువినతి



నవతెలంగాణ-మునగాల

మండలంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు బుధవారం ఎమ్మెల్యే ఎన్ పద్మావతి రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మండలానికి రద్దు చేసిన108 తిరిగి రప్పించాలని కోరారు. మునగాల ప్రభుత్వ హాస్పటల్‌ను అప్‌గ్రేడ్ చేసి ప్రజలకు 24 గంటల వైద్య సదుపాయం అందించాలని సూచించారు. వైద్యశాలలో పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. మసీదు ముందర సర్వీస్ రోడ్డు నిర్మాణం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని తక్షణ పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు.

ప్రపంచ మానవాళికి దిక్సూచి ఎర్రజెండా

- భవిష్యత్తును మార్చేది సోషలిజమే
- కాంగ్రెస్ ఎన్నికల హామీలన్నీ అమలు చేయాలి
- రుణమాఫీ చెయ్యకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు
- సీపీఐ(ఎం) జిల్లా స్థాయి శిక్షణా తరగతులలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి





నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రపంచ మానవాళికి విముక్తి మార్గం చూపింది కమ్యూనిజమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సత్య ఫంక్షన్ హాల్‌లో రెండు రోజుల సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచంలో దోపిడి, పీడన, వివక్షత, అణచివేత ఉన్నంతకాలం కమ్యూనిజం అజెయంగా నిలుస్తుందని అన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమేనని, అదే అంతిమ పరిష్కారం ఆమె అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్‌ను ఓడించిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడచినా ఇచ్చిన ఆరు గ్యారంటీలలో కేవలం రెండు హామీలు మాత్రమే అమలు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ తక్షణమే ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, లేని యెడల ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాలలో ప్రభుత్వ భూములు ఉన్నాయని, వాటిని భూమిలేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కావాలని పోరాడుతున్న వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. పేదలకు ఇండ్లు, ఇళ్లస్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు వంటివి ఈ ఆరు నెలల కాలంలో రేవంత్ ప్రభుత్వం అమలు చేసిన పాపాన పోలేదన్నారు. తక్షణమే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు.



అనంతరం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి "భారత సమాజ పరిణామ క్రమం" అని క్లాసును బోధించగా, "మతం-మతోన్మాదం" అనే క్లాసును పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ బోధించారు. ఈ శిక్షణా తరగతుల ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు గుంజ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు ప్రిన్సిపల్‌గా వ్యవహరించిన ఈ శిక్షణా తరగతులలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పారేపల్లి శేఖర్ రావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, చినపంగ నరసయ్య, గరిడేపల్లి మండల కార్యదర్శి షేక్ యాకూబ్, మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, కొండమీది రాములు, నెమ్మాది లక్ష్మి, ఇరుగు రమేష్, గోపాలదాసు నాగయ్య, ధనియాకుల శ్రీను, గోగుల సోములు, కొండేటి రాములు, పార్టీ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి

- తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్



నవ తెలంగాణ-సూర్యాపేట

విద్యుత్తు కొనుగోలు, కేంద్రాల నిర్మాణంలో జరిగిన అవినీతిపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ ముందు తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం వాస్తవాలు వివరించడం వల్లనే మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి రెచ్చిపోయి మాట్లాడుతున్నారని ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ బుధవారం ఒక ప్రకటనలో హితవు పలికారు. చావు తప్పి కన్ను లొట్టబోయి గెలిచిన జగదీశ్ రెడ్డికి కోదండరామ్‌ను విమర్శించే కనీస నైతిక అర్హత లేదని విమర్శించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భద్రాద్రి పవర్ ప్లాంట్ కాలం చెల్లిన, టెక్నాలజీతో కూడిన మిషనరీతో నిర్మిస్తున్నారని అధిక ధరలతో పక్క రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోలు చేస్తున్నారనే విషయాన్ని తెలంగాణ జన సమితిగానే కాకుండా తెలంగాణ జేఏసీగా 2016 ఉన్నప్పటి నుండే మాట్లాడుతూన్నామని పేర్కొన్నారు. న్యాయ, సాంకేతిక నిపుణుల సమక్షంలో జరుగుతున్న విచారణలో తమ అవినీతి అక్రమాల పుట్ట బయటపడుతుందనే భయంతోటే సమస్యను పక్కదారి పట్టించేందుకు అవాక్కులు చవాక్కులు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. తన పార్టీలో తన వ్యతిరేకులను బెదిరించినట్లు గానే మమ్మల్ని బెదిరిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఒకవైపు విచారణ కమిషన్ ముందు ఎవరు వాంగ్మూలం ఇస్తే వాళ్ల మీద దాడి చేయడమనే ఉలిక్కిపాటు ఇందుకు నిదర్శనం అని తెలిపారు. తమ దొంగతనం బయటపడుతుందని ఎక్కడ జైలుకు పోవాల్సి వస్తుందోనని బీజేపీ నాయకులతో రహస్య మంతనాలు నడుపుతున్న జగదీష్ రెడ్డికి కోదండరాం గురించి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు.

నేటి నుంచి నులి పురుగుల నివారణా మందుల పంపిణీ



నవతెలంగాణ-తుంగతుర్తి

చిన్నపిల్లల్లో పౌష్టికాహార లోపం, రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హెచ్ఈఓ సముద్రాల సూరి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ ప్రయివేటు గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులకు నులిపురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి మాట్లాడారు. పిల్లల శరీరంలో నులిపురుగులు ఉన్నప్పుడు అవి పిల్లల ఆరోగ్యం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని, పోషకార లోపానికి కారణం అవుతాయని, తద్వారా రక్తహీనత ఏర్పడుతుందని సూచించారు. పోషకాహారలోపం వల్ల పిల్లల శారీరక మానసిక పోషణపై హానికరమైన ప్రభావాలను చూపుతుందన్నారు. కావున రోగ నిరోధక శక్తిని పెంచడానికి 19 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు నేటి నుంచి ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమయ్య, చారి, యాదగిరి ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమర్థ పాలన కాంగ్రెస్‌కే సాధ్యం

- డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్



నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో సుస్థిర ప్రభుత్వం, సమర్థ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకలో ఆయన కేక్ కట్ చేసి మాట్లాడారు. గత 10 ఏండ్లుగా ఆటుపోట్లు ఎదురుక్కున్న రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి బలమైన పోరాడే వృక్షం అని కొనియాడారు. అటు బీజేపీకి ఇటు మోదీకి పార్లమెంట్ లోపల, బయట రాహుల్ గాంధీ తన పదునైన వ్యాఖ్యలతో ఉక్కిరిబిక్కిరి చేసిన గొప్ప నేత రాహుల్ అని పేర్కొన్నారు. జోడో యాత్ర మొదలు పెట్టి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేపట్టి అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని ఉవ్వెత్తున ఎగిసి పడే విధంగా చేసిన ఘనత రాహుల్ గాంధీకె దక్కుతుందని తెలిపారు. అనంతరం జోడో యాత్ర 2.0 మొదలు పెట్టి ఉత్తర భారతదేశం యూపి, రాజస్థాన్, హర్యానా, పంజాబ్ లాంటి రాష్ట్రాలలో బీజేపీకి చుక్కలు చూపించిన వ్యక్తి రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ రహీమ్, గడ్డం వెంకన్న, మాణిక్యం, రాంబాబు, ఆయూబ్ ఖాన్, గండూరి రమేష్, కోలా నాగరాజు, అయ్యప్ప, శివ పాల్గొన్నారు.

యువతకు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదర్శం

- యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామిశెట్టి అప్పారావు



నవతెలంగాణ-మఠంపల్లి

కాంగ్రెస్ పార్టీకే కాక యువత అందరికీ ఆదర్శనేత మంత్రి ఉకుమార్ రెడ్డి అని యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామిశెట్టి అప్పారావు అన్నారు. ఆయన బుధవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ.. ఉత్తంకుమార్ రెడ్డి యుద్ధ వీరుడుగా క్రమశిక్షణగల నేత అని, ఆయన అడుగుజాడల్లో తామంతా పయనిస్తున్నామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనలోను చేయూతనిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ యువతకు మంచి ప్రాధాన్యత ఇస్తున్నారని, యువకులను ప్రజాప్రతితులుగా తయారు చేస్తున్నారన్నారు. ఉత్తమ్ యువసేన ఆధ్వర్యంలో తాము అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. తమకు ఏకష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటారన్నారు. వారి నాయకత్వంలో మరింత ముందుకుపోతామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ముందుండి పనిచేసి మొత్తం సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా పనిచేస్తామన్నారు.

అన్ని గ్రామాలకూ అంతర్గత రోడ్ల నిర్మాణం

- నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను కలుపుతూ అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషిచేస్తానని నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో రూ.20 కోట్లతో నిర్మిస్తున్న లింగగిరి యాతవాకిళ్ళ డబుల్‌రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో అవసరం అయిన ప్రతి చోట రోడ్డు విస్తరణ పనులతో పాటూ శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిలను పునరుద్ధరించి, కొత్త వాటిని నిర్మిస్తామని అన్నారు. వేగంగా నాణ్యతతో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ గత పదేండ్లుగా అభివృద్ధికి దూరంగా ఉన్న ఈ ప్రాంతాన్ని మంత్రి ఉత్తమ్ సహకారంతో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషిచేస్తానని అన్నారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చలమల రాఘవయ్య, నాయకులు కాచవరపు జానకి రామరావులు ఈప్రాంత ప్రధాన సాగు సమస్యను పరిష్కరించేందుకు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేములూరి వాగుపై లిఫ్ట్ సమస్యను ప్రస్తావించగా తప్పని సరిగా పరిష్కరిస్తామని, మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈడ్పుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, ఎంపీపీ గూడెపు శ్రీను, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్, దేశ్‌ముఖ్, హుజూర్‌నగర్, మట్టంపల్లి మండల పార్టీ అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి, మంజునాయక్, నాయకులు, యరగాని నాగన్నగౌడ్, చలమల రాఘవయ్య, ఎంపీటీసీ వలభనేని విజయక్ష్మీ, కట్టా గోపాలరావు, దొంగరీ సత్యనారాయణ, రాజ మోహన్‌రెడ్డి, ఉస్తెల గుర్వారెడ్డి పాల్గొన్నారు.



నిషేధిత తంబాకు పట్టివేత

- 420 తంబాకు బాక్సులు స్వాధీనం

నవతెలంగాణ-కోదాడరూరల్

నిషేధిత తంబాకు బాక్సులను పట్టుకున్న ఘటన మండల పరిధిలోని రాష్ట్ర సరిహద్దు అయిన రామాపురం క్రాస్ రోడ్ చెక్‌పోస్ట్ వద్ద డీసీఎం కంటైనర్ వాహనాన్ని బుధవారం రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాహనాల చెకింగ్‌లో భాగంగా తనిఖీ చేస్తున్న క్రమంలో డీసీఎం కంటైనర్ వాహనంలో ప్రభుత్వం నిషేధించిన తంబాకును తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. వైజాగ్ నుండి నల్గొండకు తంబాకును రవాణా చేస్తున్నట్లు తెలిపారు. నిషేధిత తంబాకు 420 బాక్సులలో తీసుకెళు న్నట్లు వాటి విలువ సుమారు రెండు లక్షల 12 వేల రూపాయల విలువగల ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దీనిని పరిశీలన నిమిత్తం ఫుడ్ సేఫ్టీ అధికారులకు అప్పచెప్పుతున్నట్లు అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.



విద్యుత్ స్తంభం విరిగి 8 గేదెలు మృతి

నవతెలంగాణ-హుజూర్ నగర్

విద్యుత్ స్తంభం విరిగిపడి 8 గేదెలు మృతి చెందిన ఘటన బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని మినీ ట్యాంకు బండ్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక దొంతిరెడ్డి సుధాకర్ రెడ్డి పొలం వద్ద బుధవారం ఉదయం విద్యుత్ స్తంభం విరిగి గేదెలపై పడగా ఎనిమిది గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. పట్టణానికి చెందిన పంగా నరసింహారావుకు చెందిన 4 గేదెలు, ఉప్పతల శ్రీనివాస్‌కి చెందిన 2 గేదెలు, చాగంటి వెంకన్నకి చెందిన 2 గేదెలు మొత్తం వీటి విలువ ఆరు లక్షల రూపాయలు ఉంటుందన్నారు. గేదెల యజమానులు నీరుపేదలు కాబట్టి వారి కుటుంబాలకు ప్రభుత్వం నుండి మరియు విద్యుత్ శాఖ నుండి ఆర్థిక సహాయం ఇప్పించాలని కోరుతున్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతంకాకుండా చూడాలని కోరారు.

సికిల్ సెల్ రక్తహీనతను కలిసికట్టుగా నయం చేద్దాం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో చిన్నారులను పరీక్షించి సికిల్ సెల్ అనీమియాని గుర్తించి తక్షణమే చికిత్స చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో గిరిజన అభివృద్ధి శాఖ నిర్వహించిన ప్రపంచ సికిల్‌సెల్ రక్తహీనత నివారణ మిషన్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా సికిల్‌సెల్ రక్తహీనతపై అవగాహణా సదస్సులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఈ వ్యాధికి మన రాష్ట్రంలో 14 జిల్లాలలోని ఆదివాసీలు, గిరిజన ప్రజలు గురవుతున్నారని వారికి అవగాహన కలిగించి సరైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈరోజు నుండి జూలై మూడవ తేదీ వరకు జిల్లాలో అన్ని పల్లె దవఖానాలలో, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో, ఆశ్రమ పాఠశాలలలో, విద్యార్థి వసతి గృహాలలో, గురుకుల పాఠశాలలోని విద్యార్థులు అందరికీ ఈ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ అనునయి ఈ సందర్భంగా విద్యార్థులకు, వసతి గృహ సంక్షేమ అధికారులకు ఈ వ్యాధిపై క్షుణ్ణంగా వివరించారు. పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి .చంద్రశేఖర్, డాక్టర్ పి.వెంకట్ రమణ వ్యాధి లక్షణాలు ,నివారణ కార్యక్రమాలు, ఆహార నియమాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ నాజియా తబస్సుం మాట్లాడుతూ అతి ఎక్కువగా మేనరిక వివాహాల వల్ల వంశపారంపర్యంగా వ్యాధి సంభవించే అవకాశం ఉందని తెలిపారు. కావున ఈ వివాహాలకు దూరంగా ఉండాలని సూచించినారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కొమ్ము శంకర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ గిరిజన అభివృద్ధి శాఖ సమన్వయంతో ప్రణాళికలు రచించి జిల్లాలో విద్యార్థులకు అవగాహన కల్పించి పరీక్షలు నిర్వహించి ఎనీమియాకు గురైన విద్యార్థులను గుర్తించి తగు చికిత్స అందించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వసతి గృహ సంక్షేమ అధికారులు అడిగిన ప్రశ్నలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని పద్మావతి, జిల్లా మీడియా అధికారి అంజయ్య గౌడ్ ,గిరిజన అభివృద్ధి కార్యాలయ సూపరిండెంట్ కె పార్థసారథి, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి



నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిలుకూరు, కోదాడ, అనంతగిరి మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. చెక్కులను తమ తమ బ్యాంకు ఎకౌంట్‌లో త్వరగా వేసుకోవాలి అని సూచించారు. 119 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, రావిళ్ళ కృష్ణ, లక్ష్మిమౌనిక, వివిధ మండలాల ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు ,మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక..

పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, ఆర్ఎంపీల స్టేట్ ప్రెసిడెంట్ తోట ప్రసాద్ బాబు ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పిటిసి మండల కృష్ణకుమారి శేషు, ఎర్నేని వెంకటరత్నం బాబు, కొల్లు క్షత్రియ, సాదినేని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

- విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మెన్ నాగేశ్వరరావు



నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మెన్ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని సబ్ స్టేషన్ లో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకొని పలు అంశాలపై అవగాహన కల్పించారు. వినియోగదారుల నుండి మొత్తం 41 సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు రాగా అందులో ఎక్కువగా వ్యవసాయ కనెక్షన్ల సమస్యలు, విద్యుత్ ప్రమాదాలతో మృతి చెందిన బాధితుల పరిహారం చెల్లింపు సమస్యలు,పెండింగ్‌లో ఉన్న బిల్లుల సమస్యలు, మీటర్ చేంజింగ్ వంటి సమస్యలు వచ్చినట్లు తెలిపారు. రానున్న 45 రోజుల్లో వీలైనంత వరకు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. వినియోగదారులు కార్యాలయాలు చుట్టూ తిరగనవసరం లేకుండానే సమస్యల ఫిర్యాదుల కోసం సిజిఆర్ఎఫ్ పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే కన్స్యూమర్ గ్రీవెన్స్ సెల్ ఈ సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెంబర్లు వెంకట్, శోభారాణి, హుజూర్నగర్ డిఇ వెంకట కృష్ణయ్య, ఏడి ఈ వెంకన్న,ఏఈలు మల్లెల శ్రీనివాస్, వినోద్, కీర్తి రెడ్డి, లైన్ మెన్‌లు, లైన్ ఇన్ స్పెక్టర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని లింగాల గ్రామంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దొంగరి గోపికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం గోపికృష్ణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాహుల్ ప్రధాని కావడం తథ్యమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ సీనియర్ నాయకులు జుకురి గాంధీ, మామిడి చంద్రం, సలిగంటి రమేష్, దొంగరి రత్నమాల, పిన్నని సందీప్ వర్మ, శేఖర్, చింతమల్ల నవీన్, యడవల్లి మనోజ్, కార్యకర్తలు, యువత, తదితరులు పాల్గొన్నారు.



కోదాడరూరల్: రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని బాబు, మున్సిపల్ చైర్మెన్ సామినేని. ప్రమీల, వైస్ చైర్మెన్ కందుల. కోటేశ్వరరావు కౌన్సిలర్లతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భగవంతుడు వారికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గంధం యాదగిరి, షాబుద్దీన్, చందు నాగేశ్వరరావు ,తేప్పని శ్రీను, నెమ్మది దేవమని, బాగ్దాద్, భాజాన్, ఫయాజ్, ముస్తఫా, దాదావాలి, బాబా, షఫీ, ఖలీల్ పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని అనాజీపురం గ్రామంలో హిందుస్థాన్ శానిటరీ వెరీ కంపెనీ వారు బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును ని స్థానిక ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు.జనరల్ చెకప్ చేసిన అనంతరం జనరల్ మెడిసిన్‌ను ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ రమేష్‌బాబు, డాక్టర్ నికిత, పాల సంఘం మాజీ చైర్మెన్ ఏదునూరి మల్లేశం, పంచాయతీ సెక్రెటరీ బట్టు స్వాతి, మాజీ వార్డుసభ్యులు పిట్టల వెంకటేశం, కంపెనీ ఎంప్లాయీస్ శ్రీరామ్ శివకుమార్, శ్రీరామ్ జంగయ్య, ఏదునూరి అంజయ్య, జంగా ఐలయ్య, జూపల్లి లింగస్వామి, సత్య నారాయణ, కారోబార్ బొల్లెపల్లి స్వామి పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీ యందు రూ.1.00 కోటి ఎస్‌డీఎఫ్ నిధులతో యూజీడీ అంతర్గత మురికి కాలువ నిర్మాణపనులు, రూ.2.00 లక్షలు జనరల్ ఫండ్ నిధులతో అంతర్గత మురికికాలువ రిపేర్ల నిర్మాణపనులు, రూ.5.00 లక్షలు పట్టణ ప్రగతి నిధులతో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పార్క్ యందు వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు అదేవిధంగా బాహర్‌పేట్ యందు రూ.2.00 లక్షలు జనరల్ ఫండ్ తో మురికి కాలువలపై స్లాబ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, గౌరవ చైర్‌పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ప్రారం భించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వార్డు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నందనం గ్రామానికి నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నందనం గ్రామానికి ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి, సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్‌డ్రయినేజీ ,వాటర్ ప్లాంట్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి నందనం ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్‌బాబుగౌడ్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని గత ఎన్నికలలో చేసినా వాగ్దానాలకు అనుగుణంగా నందనం, మదిరెసింగిరెడ్డి గూడెంలకు నిధులు మంజూరు చేయాలని కోరినట్టు తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో కొండాపురం చంద్రమౌళి, నాగేలి సత్యనారాయణగౌడ్,మట్టబాలరాజ్, గ్రామస్తులు ఉన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని బొందుగుల జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాలలో 2009 - 2010 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం పాఠశాలఆవరణలో ఘనంగా నిర్వహించారు. గురువులతో కలిసి పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించి గురువులను సన్మానించుకున్నారు.కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులు స్థానికంగా ఉండాలి

నవతెలంగాణ-భువనగిరి

క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జెడ్పీ వైస్‌చైర్మెన్ ధనావత్ బీకునాయక్ అన్నారు.బుధవారం జెడ్పీ కార్యాలయ సమావేశపుహాలులో 3వ వ్యవసాయం స్థాయి సంఘం సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం పంటలసాగు కోసం రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.అదేవిధంగా మార్కెట్‌లో అక్కడక్కడ కల్తీ విత్తనాలు విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉందని అలాంటి వారిపై ఉక్కు పాదం మ్రోపాలని వ్యవసాయ శాఖ అధికారి అనురాధకు సూచించారు. 5 వ మహిళా శిశు సంక్షేమ స్థాయి సంఘం సమావేశం బీబీనగం జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడీకేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ ఆరోగ్య లక్ష్మిపథకం. పోషణ్ అభియాన్ ప్రీ స్కూల్ సఖి కేంద్రం పనితీరు తీరుపై ప్రాజెక్టుల వారీగా సమీక్షించారు.అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ ఎస్.శోభారాణి. డిప్యూటీ సీఈవో డి.విష్ణువర్ధన్‌రెడ్డి,జెడ్పీటీసీ సుబ్బూర్‌బీరుమల్లయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు కేవీ.కృష్ణవేణి,కె.అనురాధ పాల్గొన్నారు.

జనరల్ బాడీ వేదికగా సమస్యల పరిష్కారానికి కృషి చేశా

నవతెలంగాణ-రాజపేట

ఎంపీటీసీగా ఎంతో నమ్మకంతో గెలిపించిన రేణిగుంటనర్సాపురం గ్రామ ప్రజలకు రుణపడి ఉన్నానని, జనరల్ బాడీ వేదికగా, ప్రతినిధులకు అధికారులకు నేరుగా విన్నపాలు చేసి దృష్టికొచ్చిన అనేక సమస్యలు పరిష్కారానికి కృషి చేశానని ఎంపీటీసీ సభ్యులు బొడ్డుల మౌనిక నగేష్ అన్నారు.బుధవారం ఆమెన్ సమావేశంలో మాట్లాడారు. రాజాపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండలసర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ తాను గెలిచి ఐదు సంవత్సరాలు అవుతున్నదని, నాలుగున్నర సంవత్సరాలు ప్రతిపక్షంలోనే ఉన్నానని, చాలావరకు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం, తన దృష్టికి వచ్చిన సమస్యలపై వెంటనే స్పందించడం జరిగిందన్నారు.విద్య వైద్యం రోడ్లు పెన్షన్లు రేషన్ కార్డు అక్రమ వెంచర్లు ఎస్సీ హాస్టల్స్ జ్యోతిరావుపూలే బాయ్స్ రెసిడెన్షియల్ హాస్టల్ రాజపేటకు తీసుకురావాలని, ప్రైవేట్ పాఠశాలల అక్రమ దోపిడీపై చర్యలు తీసుకోవాలని ఇలా పలు సమస్యలు పరిష్కారం కోసం గత ఎమ్మెల్యే దృష్టికి ప్రభుత్వ పెద్దల దృష్టికి నాయకుల దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి తన వంతుగా పోరాడానన్నారు. కానీ గత ప్రభుత్వం అధికార పార్టీ నాయకులను ఒక విధంగా ప్రతిపక్ష నాయకులను ఒక విధంగా చూసిందని, అధికారులు కొందరు ప్రవర్తించడం బాధ కలిగించిన విషయం కొంతమంది అధికారులు ఏ విధంగా సమస్యల పరిష్కారం అవుతాయో సరైన సూచనలు ఇచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. వారందరికీ ధన్యవాదాలు చెబుతూ రేణికుంట,నర్సాపూర్ గ్రామప్రజలకు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి పలు సమస్యలు పరిష్కరించవలసిందిగా కోరారు. అయన సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



పలువురు నేతలకు ఆహ్వాన పత్రిక అందించిన డాక్టర్ వంగపల్లి

నవతెలంగాణ-రాజపేట

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ప్రమాణస్వీకారం ఆహ్వాన పత్రికను జిల్లాలోని పలువురు ప్రముఖులకు బుధవారం ఐవీఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్‌చైర్మెన్, భక్తిరత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆహ్వానించి అందజేశారు. రాజపేటలోని దేవాలయంలో రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రముఖ పాత్రికేయులు ఉప్పల రమేష్‌గుప్తాకు, రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ధిలింగం, ఉపాధ్యక్షులు బిజ్జాల విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి బిజ్జాల రమేష్, కార్యవర్గ సభ్యులు ఉప్పల రమేష్‌లకు ఆహ్వాన పత్రికను అందించి ఈనెల 23 వ తారీఖున ఆలేరులో జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి మాట్లాడుతూ ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పూర్వ మాజీ టూరిజం శాఖ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆదేశాలతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్తా సలహా మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఐవీఎఫ్ కమిటీ ప్రమాణ స్వీకారానికి ముందుండి జిల్లాలోని పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రిక అందించి ఐ వి ఎఫ్ విస్తృత సేవల గురించి వివరించడం జరిగిందని కార్యక్రమానికి పెద్దఎత్తున ఆర్యవైశ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.



కాంగ్రెస్‌తోనే పల్లెల అభివృద్ధి సాధ్యం

- మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం పల్లెల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట, ప్రజా పరిషత్ కార్యాలయల్లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు అందజేశామన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి మాట మేరకు ఆగస్టు 15వ తేది వరకు రుణమాఫీ అవుతుందని జూలై15వ తారీకు మొదటి విడత, జూలై 20వ తేదీ రెండో విడత, జూలై 30 వ తేదీ మూడో విడతగా రూ.2లక్షల రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. ధరణి సమస్యలు పరిష్కరించేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూర అనురాధ బీరయ్య, ఎంపీటీసీలు కర్రె విజయ వీరయ్య, ఎడ్ల సుగుణమ్మరాంరెడ్డి, కొక్కలకొండ అరుణ, ఎంపీడీవో కోట నవీన్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రాజపేటలో జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట పట్టణకేంద్రానికి చెందిన గోళ్లేన నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.వారి కుటుంబనికి జై శ్రీరాం ఫౌండేషన్ తరపున రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంగం మధు, బిర్రు సురేష్, కోయ మధు, సంగం వేణు, గొల్లనే శేఖర్ ,గోళ్లేన స్వామి, గోళ్లేన నర్సింహులు, గోళ్లేన నరేష్,మార్క శివ,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు.సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతిరెడ్డి, మహిళా రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మతో కలిసి యాదగిరిగుట్ట లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిశారు.ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ పరిధిలో వర్టూరు గ్రామంలో 14 నెలలుగా, చందేపల్లి గ్రామంలో 10 నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని తెలిపారు.ఇదే పరిస్థితి ఆలేరు నియోజకవర్గవ్యాప్తంగా ఎక్కువ గ్రామాలలో ఐదు నెలలకు పైగా పెండింగ్ వేతనాలు ఉన్నాయని తెలిపారు.చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభమైనందున పిల్లలకు నోటు పుస్తకాలు కూడా కొని ఇవ్వలేని పరిస్థితిలో గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే కార్మికులకు ఇప్పించే ఏర్పాట్లు చేయాలని కోరారు.వెంటనే ఎమ్మెల్యే డీపీఓతో మాట్లాడి పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కమిటీ సభ్యులు సిద్ధంకి యాదగిరి,,జిల్లా నాయకులు నోముల స్వామి,లక్ష్మీపతి, బాలయ్య, సుగుణమ్మ, లక్ష్మమ్మ,ఎల్లమ్మ,మల్లాలా యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికులకు సేఫ్టీమోకులు అందించాలి

- చేతి వృత్తిదారుల జిల్లా కన్వీనర్ మాటూరి బాలరాజుగౌడ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గీత కార్మికులకు సేఫ్టీమోకులు వెంటనే అందించాలని చేతి వృత్తిదారుల జిల్లా కన్వీనర్ మాటూరి బాలరాజుగౌడ్ అన్నారు.తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం భువనగిరి మండల కమిటీ సమావేశం పాండాల మైసయ్య అధ్యక్షతన పట్టణంలోని వృత్తిదారుల భవన్‌లో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గీత కార్మికులకు అనేక ఏండ్లుగా వృత్తి చేస్తూ ప్రమాదాలకులోనై ఏటా వందలాది మంది చనిపోతున్నారని,వాటిని నివారించడానికి ప్రభుత్వం సేఫ్టీ మోకులు అందిస్తుందన్నారు. ఎన్నికల్లో వాగ్దానం చేశారని వెంటనే గీతకార్మికులకు సేఫ్టీ మోకులు అందించి గీత కార్మికులను రక్షించాలని డిమాండ్ చేశారు.రెండేండ్లుగా తాటి చెట్ల పైనుండి పడి మరణించిన, శాశ్వత వికలాంగులైన, గీత కార్మికులకు రావాల్సిన ఎక్స్‌గ్రేషియా,గీత కార్పొరేషన్ ద్వారా అందించాల్సిన తాత్కాలిక పరిహారం అందించాలని కోరారు. భువనగిరి మండలంలో మంది చనిపోయిన12 మందికి, శాశ్వత వికలాంగులైన 8 మందికి తాత్కాలిక పరిహారం అందించక పోవడంతో అనేక అవస్థలు పడుతున్నారన్నారు.తక్షణమే ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.50 సంవత్సరాలు పైబడిన గీత కార్మికులకు ప్రభుత్వం వృత్తి పింఛన్లను ఇవ్వడంలో రెండేండ్ల నుండి కాలయాపన చేస్తుందన్నారు.50 ఏండ్లు నిండిన వృత్తి పింఛన్లకు అర్హులైన గీత కార్మికులు రెండు సంవత్సరాలు పైబడి ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకొని కండ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారన్నారు. వెంటనే గీతా కార్మికులకు పెన్షన్లను ప్రభుత్వం ప్రకటించిన విధంగా పెంచి తక్షణమే రెగ్యులర్‌గా పెన్షన్లు అందించాలని డిమాండ్ చేశారు. జూలై,ఆగస్టు మాసాలలో అమరుల యాదిలో కల్లుగీత కార్మిక ఉద్యమంలోవృత్తి రక్షణ సంక్షేమం కొరకు హక్కుల కొరకు పోరాడిన, మహనీయులన్నారు. బొమ్మగాని ధర్మభిక్షం, తొట్లమల్సూరు, బైరుమల్లయ్య, సూదగాని యెట్టయ్య లాంటి అనేకమంది అమరవీరులు ఉన్నారన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గీతా కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ గ్రామగ్రామాన కల్లుగీత కార్మిక ఉద్యమంలో అమరులైన మహనీయులని, జ్ఞాపకం చేసుకుంటూ సభలు నిర్వహించనున్నామన్నారు.వీటిని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పాండాల మైసయ్య, మట్ట బాలరాజు, రంగా కొండల్, గడ్డమీది సోములు, కొండ అశోక్, మచ్చ భాస్కర్ పాల్గొన్నారు.



ఆదర్శంగా ప్రభుత్వ విద్య

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఆదర్శవంతంగా ప్రభుత్వ విద్యను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ హనుమంతు కె.జండగే అన్నారు.ప్రభుత్వ నిధులతో అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జరుగుతున్న అభివృద్ధిపనులను బుధవారం ఆయన మండలంలోని గుడిమల్కాపురం, నారాయణపురం ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన నీటి కుళాయిలు, మూత్రశాలలు, స్కూల్ భవనాల మరమ్మతుల వంటి పనులను పరిశీలించారు.మరమతుపనుల పూర్తయినప్పటికీ 25 శాతం నిధులు మాత్రమే చెల్లించారని, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర కలెక్టర్ దృష్టికి తెచ్చింది.పనులు పూర్తయిన వాటన్నింటికీ బిల్లులు చెల్లించాలని ఎంపీడీవోను కలెక్టర్ ఆదేశించారు.మధ్యాహ్న భోజన బిల్లులతోపాటు టిఫిన్ బిల్లులు సకాలంలో రాక ఇబ్బందులు పడుతున్నామని బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులు కోరారు.మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు.పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్స్ అందాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు.విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే శ్రద్ధగా చదివినట్లయితే ఒత్తిడి లేకుండా అత్యధిక ఫలితాలు సాధించవచ్చని సూచించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ సమస్యలపై తహసీల్దార్‌తో రివ్యూ చేశారు.అనంతరం మాట్లాడారు.ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఈనెల 19 నుంచి బడిబాట కార్యక్రమం నిర్వహించమన్నారు. ఫలితంగా మండలంలో 2 మూతపడిన పాఠశాలలను తిరిగి పునర్ ప్రారంభించామన్నారు.సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుప్త ఉమా,ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి,తహసీల్దార్ కృష్ణ,ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, ఏపీఎం జి.యాదయ్య,పంచాయతీ కార్యదర్శి నరేష్,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలకు అండగా ఉంటా

నవతెలంగాణ-అడ్డగూడూరు

30 ఏండ్లు పార్టీ జెండా మోసిన నాయకులకు, కార్యకర్తలకు అండగా నేనుంటానని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి.ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి అగ్ర నేత రాహుల్ గాంధీకీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడారు. 30 ఏళ్లుగా పార్టీ జెండాని మోస్తూ నికార్సైన కాంగ్రెస్ శ్రేణుల శ్రమ ఫలితమే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, అదేవిధంగా జిల్లాలో రెండు ఎంపీ సీట్లు, అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకోవడమన్నారు.ఇదే ఉత్సాహంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించాలని పిలుపునిచ్చారు. అనంతరం అడ్డగూడూరు పట్టణ కేంద్రానికి చెందిన ఎంపీటీసీ గూడెపు (పెండేల) భారతమ్మ భర్త, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెపు పాండు నాన్న ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా ఎల్లయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.యూత్ కాంగ్రెస్ నాయకులు కప్పల రాజేష్ వాళ్ళ నాన్న రాములు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థికసాయం అందజేశారు.లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన ఆకుల వెంకన్న ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నర్సయ్య, మాజీ మార్కెట్ చైర్మెన్ వళ్లంభట్ల పూర్ణచందర్‌రావు,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ నారగోని అంజయ్యగౌడ్, వంగాల సత్యనారాయణ, పూలపల్లి సోమిరెడ్డి, నాగులపల్లి రమేష్, వళ్లంభట్ల రవి, కన్నెబోయిన గంగరాజు, కడారి రమేష్, పనుమటి దుర్గ, పాటి సభిత రాంకుమార్‌రెడ్డి, బాలెంల రమేష్, బాలరాజు, మేడబోయిన శ్రీను, అలువాల శంకర్, బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు గూడెపు నాగరాజు మారిశెట్టి మల్లేష్, రాజశేఖర్ రెడ్డి, నవీన్, ఎండి షకీల్, మందుల సోమన్న పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



స్వర్ణగిరిలో వెంకటేశ్వర్‌రెడ్డి పూజలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పట్టణంలోని స్వర్ణగిరి దేవాలయంలో వెంకటేశ్వర స్వామిని బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. వారి వెంట దేవాలయం జీఎం మురళీకృష్ణ, సాధినేని మధుకర్,కుతాడి సురేష్, వల్లాపువిజయ్, గాజుల నవీన్,దండబోయిన బాలరాజు, కవాడి నవీన్,శ్రీశైలం,నరేష్, శేషు, మోతే మనోహర్ ఉన్నారు.



నకిలీ విత్తనాలు విక్రయించే దుకాణాలపై కఠిన చర్య తీసుకోవాలి

- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

నకిలీ విత్తనాలను విక్రయించి రైతులను మోసగించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు.స్థానిక మండల కార్యాలయంలో బుధవారం రైతుసంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులు వ్యవసాయ పనిలో బిజీబిజీగా ఉన్నారని నకిలీ విత్తనాలు విక్రయించడం మూలంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతుంటే వ్యవసాయ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. రైతుకు వ్యవసాయ అధికారులు ఏ కాలంలో, ఏ నేలకు ఎ విత్తనాలు వాడాలో పరీక్షించి సిఫారసు చేసినవే దుకాణాదారులు అమ్మాలి కాని రైతుల బలహీనతను ఆసరా చేసుకుని విత్తనాలు, ఎరువులు, రసాయణాలు ఇష్టారీతిగా రైతులకు అంటగడుతున్నారని విమర్శించారు. కంపనీ హోలో గ్రాం లేకున్నా, ఎంఆర్‌పీధరలకు కాకుండా ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారన్నారు. ధరల పట్టికను షాపు ముందు ప్రదర్శించడం లేదని, నకిలీ హైబ్రేడ్ విత్తనాలను రైతులకు మాయ మాటలు చెప్పి కట్టబేట్టడంతో చాలా చోట్ల విత్తనాలు మొలకెత్తకపోవడంతో మళ్ళీ కొనుగోలు చేసి పోయడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడాల్సివస్తుందన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి నకిలీ విత్తనాలు సరఫరా చేసే దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోకుంటే రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులతో ఆందోళన నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహాచారి, బోయిని ఆనంద్, గాదె నరేందర్, బల్గూరి జయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని మంత్రి, ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని వెంకటేశ్వరకాలనీలో ఈనెల 21 నుండి ప్రారంభంకానున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలును ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తూ బుధవారం దేవస్థాన కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. హైదారాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆలయ కమిటీ సభ్యులు మందుల సామేలును శాలువాతో సన్మానించారు.నాలుగురోజుల పాటు బ్రహ్మోత్సవ కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కొప్పుల కరుణాకర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి సోమవెంకటేశ్వర్లు, గుండగోని రామచంద్రుగౌడ్, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, మెట్టు మంగేష్, ఆమనగంటి వెంకట్‌రెడ్డి,పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బయ్యనిరాజు,బండారు వెంకట్‌రెడ్డి,మెంట నగేశ్ తదితరులు పాల్గొన్నారు.



పందుల స్వైరవిహారం

- పట్టించుకోని అధికారులు
- పొంచి ఉన్న వ్యాధులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలకేంద్రంలో పందులు స్వైరవిహారం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. అసలే వర్షాకాలం అంటు రోగాలతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది.దీనికి తోడు పందుల స్వైరవిహారం ప్రజలను ఆందోళనలకు గురి చేస్తున్నాయి. సర్పంచుల పాలన లేకపోవడంతో అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.పందులు మురికి కాలువలలో పొర్లాడి దుర్వాసనను వెదజల్లుతూ వీధుల వెంట తిరుగుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే సంబంధిత అధికారుల జోక్యం చేసుకొని పందులను ఊరికి దూరంగా పారదోలాలని కోరుతున్నారు.



సంరక్షణ యూత్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణనికి చెందిన గొరిగే మహేష్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు.ఈ సందర్భంగా సంరక్షణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థికసాయాన్ని మృతుని కుటుంబసభ్యులకు బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మోటే గణేష్, ఈతాకుల క్రాంతికుమార్, మిర్యాల మల్లేష్, మోటే రమేష్, బండ గణేష్, మోటే మహేష్, మోటే బీరుమల్లు, బెలిదా శేఖర్, గొరిగే గణేష్, కాటం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
4
గురువారం జూన్ 20, 2024 www.navatelangana.com

రెడ్డి భవన్ కోసం స్థలం దానం

నవతెలంగాణ-చిట్యాల టౌన్

మున్సిపాలిటీలో రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి 202 గజాల ప్లాటును రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొబ్బలి శివశంకర్ రెడ్డి- శ్వేతా దంపతులు 11వ వార్డులోగల ఎంఎస్ రెడ్డి కాలనీలో ఉన్న సొంత స్థలాన్ని బుధవారం దానం చేశారు. నల్గొండ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రెడ్డి సంక్షేమ సంఘం చిట్యాల పేరున రిజిస్ట్రేషన్ చేయించి ,రిజిస్ట్రేషన్ పత్రాలను రెడ్డి సంక్షేమ సంఘం పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు బొబ్బలి పాండు రెడ్డి, కోమటిరెడ్డి రాంరెడ్డి, పాటి మాధవరెడ్డి, వరకాంతం శ్రీనివాస్ రెడ్డి , వరకాంతం నరేందర్ రెడ్డి, జిగిని బిక్షం రెడ్డి, కాకులారపు బొరారెడ్డి, ఏనుగు సుధాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, కందాటి కృష్ణారెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, ఉట్కూరి కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

టీపీఎస్ఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

టీపీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హైదరాబాద్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు మధు, గౌరవ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, ట్రెజరర్ నరేష్, దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు జైహిందర్ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు లక్ష్మి, నవీన్, వెంకటేష్, కార్యనిర్వాహక సభ్యులు రమేష్ గౌడ్, పద్మ, నగేష్, రవి పాల్గొన్నారు.



ఉద్యోగాల కల్పనలో గత పాలకులు విఫలం

- మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



రాష్ట్రంలో రెండు పర్యాయాలు పాలన సాగించిన టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫనిగిరి గట్టు వద్ద నూతనంగా ఐటిఐ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మాటలకే పరిమితమై నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉండడం ఇందుకు నిదర్శనం అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటిఐ కళాశాలలు ఎంతో దోహదం చేయనున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.2,400 కోట్లతో 290 ప్రభుత్వ, ప్రయివేటు ఐటిఐ కళాశాల ద్వారా అడ్వాన్స్ టెక్నాలజీతో కొత్త కోర్సులలో శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. టాటా టెక్నోలాంటి ప్రతిష్టాత్మక కంపెనీల ద్వారా శిక్షణ ఇప్పించి యువకులకు అప్రెంటిస్ పూర్తయ్యేలోగానే ఉద్యోగ నియామక పత్రాలు అందజేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ఇప్పటికే ముందడుగు వేయడం జరిగిందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణంలో అర్హులైన నిరుపేదలకు నివాసాలు కేటాయించే విధంగాతాను చేపట్టిన 2160 నివాసాల నిర్మాణాలు అక్టోబర్ లేదా నవంబర్ నాటికి పూర్తవుతాయన్నారు. ఎలాంటి అవినీతికి తావివ్వకుండా పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక జరగాలని ఆదేశించారు. నల్గొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగుల పాలిట కల్పవృక్షంగా ఐటిఐ కళాశాలలు నిలవడం ఖాయమన్నారు. పరిశ్రమలకు కావలసిన శిక్షణను ఈ కళాశాలలో పూర్తిచేసి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ ప్రియాంక, మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి, ఎంపీపీ జి. శ్రీనివాస్, నాయకులు సాముల శివారెడ్డి, ఎరగాని నాగన్న గౌడ్, అల్లం ప్రభాకర్ రెడ్డి, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మధిర ప్రతాపరెడ్డి, దాసా నాగేశ్వరరావు, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, కె .చెన్నారెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎఐసీసీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పట్టుదల ఓపిక ఎంతోమందికి స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. నిజాయితీ కలిగిన కృషితో ప్రజలకు సేవ చేస్తూ జనం మెచ్చిన నాయకులు రాహుల్ గాంధీ అన్నారు. భిన్నత్వం సామరస్యం కరుణ అనేది కాంగ్రెస్ పార్టీ తత్వమని ఇవన్నీ రాహుల్ గాంధీలో ఉన్నాయని రాజ్యాంగ పరిరక్షణ కోసం సుదీర్ఘకు పోరాటం చేసిన గొప్ప నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ ప్రవీణ్ రెడ్డి కొండారాజు కటకం వెంకటేశ్వర్లు అనోక్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-కోదాడరూరల్

అధికారుల సమష్టి కృషితోనే మండల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇందుకు అధికారులందరూ సమన్వయంతో ముందుకు సాగాలని శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులు ఆమె ఆదేశించారు. పంచాయతీలకు కల్పించాల్సిన మౌలిక సౌకర్యాల గూర్చి తన దృష్టికి తీసుకొస్తే మంత్రి సహకారంతో వాటి కల్పనకు బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు. వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా వుండేందుకు గాను మండల కేంద్రం నుంచి రత్నవరం, కాగిత రామచంద్రాపురం గ్రామాలకు వెళ్లే రహదారులను వెడల్పు చేసే పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేశారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతుందన్నారు. అనంతరం మండలంలోని 23 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. సమావేశనంతరం అంగన్ వాడీ టీచర్లు తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపిక, ఆర్డీవో సూర్యనారాయణ, ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, తహసీల్దార్ హేమమాలిని, ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కల్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేశారని అన్నారు. పేదింటి బిడ్డలకు పెద్ద కొడుకులా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అని చెప్పారు. గతంలో ఎన్నికల కోడ్ ఉన్నందున కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఆలస్యమైందని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసినందున నిరుపేదలకు అందాల్సిన ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతామని అన్నారు. కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో అవక తవకలు జరిగితే సహించేది లేదని అన్నారు. అరుగ్యారంటీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమరుగోముల స్నేహలత, మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ,మండల తహసీల్దార్ సుధ, ఎంపీడీవో, తోపాటు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్,మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమిలాల్, జిల్లా నాయకులు సుంకర జనార్దన్, కందుకూరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో రాహుల్‌గాంధీ పుట్టినరోజు సంబురాలు బుధవారం పార్టీ కార్యకర్తలు నిర్వహించారు ముందుగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు చేశారు. మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ఏ ఎజాస్, మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మవెంకట్ స్వామి, మాజీ ఎంపీటీసీ ఎండి జానుద్దీన్, వల్లేపు ఉప్పలయ్య, పొరల సతీష్ , మల్లెల శ్రీకాంత్ , బీజనీ భాస్కర్ ,అంగడి ఆంజనేయులు, సాగర్, ఎండి బాబా, ఎండి జావిద్, ఎండి జలీల్, అంతే అఖిల్ , పత్రి రమేష్, మండల మహిళా అధ్యక్షురాలు దీప పాల్గొన్నారు.



ఆలేరులో..

రామన్నపేట: ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్‌సెంటర్‌లో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు.ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, జిల్లా నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి మాట్లాడుతూ దేశానికి కాంగ్రెస్ నాయకత్వం, రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జినుకల ప్రభాకర్, కక్కిరేణి విజయ్, గుత్త నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న మొహమ్మద్ నాసర్, కేశవ దాస్ వెంకటేష్, కొత్త పల్లి అబ్రహం కుమార్, మిర్జా బషీర్ బేగ్, అయ్యాడపు నర్సిరెడ్డి, సాల్వేర్ లింగం, రామిణి రమేష్, జెల్ల వెంకటేశం, ఆముద లక్ష్మణ్, అనంతకుమార్, మొహమ్మద్ మెహబూబలి, మొహమ్మద్ షబ్బీర్, గురుకు శివ, మొహమ్మద్ బషీర్ దౌల, కోట సుధాకర్, కొమ్ము శేఖర్ పాల్గొన్నారు.

రాజపేట: మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహం ప్రాంగణంలో రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అంగన్వాడీవన్ టూ భవిత వికలాంగుల స్కూల్లో పండ్లు పంపిణీ కార్యమాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్ చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ శాఖ నాయకులు, మహిళా శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను మెరుగుపర్చాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణాలో విద్య వ్యవస్థ మెరుగు పరచడంతో పాటు విద్యాశాఖ మంత్రి పదవిని ఎవరికైనా కేటాయించాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభిరామ్ అన్నారు. బుధవారం పట్టణంలోని హౌజింగ్ బోర్డులో గల బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపులేని పాఠశాలలను తక్షణమే రద్దు చేయాలని, అధిక ఫీజులను వసూలు చేస్తున్న విద్యా సంస్థల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులతో పాటు డిప్యూటీ డీఈవో, డీఈవో పోస్టులు, విద్యాశాఖ సంబంధించిన ఇతర పోస్టులన్నీ పూర్తి స్థాయిలో భర్తీ చేసి మెరుగైన విద్యను అందించాలన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అర్హులైన పేదలందరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, పట్టణ ప్రధాన కార్యదర్శి మేడీ నవీన్. జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ దామరచర్ల అధ్యక్షులు రంగ తదితరులున్నారు.

విద్యుత్ సార్లూ ఏందిది ?

- పైసలిస్తేనే కదులుతున్న పనులు
- ప్రభుత్వచార్జితో పాటు ప్రత్యేకచార్జి విధిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది....?
- భువనగిరి కరెంటు ఆఫీస్‌లో అంతా అధికారుల ఇష్టారాజ్యం మారిందని విమర్శలు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఒకవైపు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన ఉపేక్షించేది లేదని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరిస్తున్న నేపథ్యంలో అవేమి మాకు పట్టవు అన్న చందంగా భువనగిరి విద్యుత్ శాఖ తీరు మారిందని పలువురు ఆరోపిస్తున్నారు.వివరాల్లోకి వెళితే భువనగిరి పట్టణ ఏఈ కార్యాలయంలో అవినీతి జలగలు రాజ్యమేలుతున్నాయని , కొంత మంది అధికారులు, సిబ్బంది వినియోగదారులను, రైతులను పైసల కోసం పట్టిపీడిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.పైసలు ముట్టందే ఫైల్ పై సంతకాలు కూడా పెట్టడం లేదని వినియోగదారులు, రైతుల నుంచి ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి ముక్కు పిండి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది మొదలుకొని ఓ స్థాయి అధికారుల వరకు పైసలు ముట్టందే పనిచేయరన్న వాదనలు ఆయా వర్గాల నుంచి వినిపిస్తున్నాయి.క్షేత్రస్థాయి లోని అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది వ్యవహారాలు సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు తెలిసిన కూడా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే అధికారులు పట్టించుకోకపోవడం,వారిలోను కొంత మంది మామూళ్లకు అలవాటు పడటంతో కిందిస్థాయి అధికారులు చెలరేగిపోతున్నారనే విమర్శలున్నాయి.కాగా జిల్లాలోని పలువురు అధికారులు, సిబ్బందిపై రైతులు, వినియోగదారుల నుంచి సంబంధిత ఉన్నతాధికారులకు ఫి ర్యాదులు సైతం వెళ్లినట్టు సమాచారం.

ఏఈ సారు నియమించిన మరో ప్రయివేట్‌ఏఈ

సాధారణంగా ఒక ప్రభుత్వ అధికారిని ఎన్నుకోవాలంటే కొన్ని నియమ నిబంధనలు ఉంటాయి.కానీ నేనే అధికారిని అయినప్పుడు నేనే మరో అధికారిని నియమించొచ్చు అనుకున్నారో ఏమో సదురు ఏఈ ఒక ప్రయివేట్ వ్యక్తిని నియమించారని పలువురు తెలుపుతున్నారు.పనిభారం తప్పించుకోడానికి అని మీరు భావిస్తే పప్పులో కాలు వేసినట్టే.ఏఈ సారు ఆమ్యామ్యాల విషయమై ప్రయివేట్ వ్యక్తి నియమించిందే నియమం,నిర్ణయించిందే ధర అని పలువురు ఆరోపిస్తున్నారు.స్థానిక విద్యుత్ కార్యాలయంలో అంతా ప్రైవేటు పెత్తనంగా మారిందని ప్రైవేట్ వ్యక్తుల ద్వారా డబ్బులను వసూలు చేపిస్తూ ఏఈ జేబు నింపుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ప్రతి పనికి ఓ రేటు అంతా ప్రైవేటు వాళ్ళ చేతుల్లోనే ఉందని మీటరు అప్లికేషన్ నుంచి మొదలు లైన్ల ఎస్టిమేషన్‌ల వరకు అంతా వారి పెత్తనమే నడుస్తుందని చివరికి లైన్‌మైన్నైనా సరే ఏ పనికైనా వారిని అడగాల్సిన దుస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు.వారికి జీతం లేకున్నా,ఉద్యోగస్తులు కాకున్నా కానీ వారు మాత్రం ఏఈ తర్వాత రెండో ఏఈ అనే పేరు వారి కుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.ఎవరా వ్యక్తులు? వారుకున్న హొదా ఏంటి?వారు ఎప్పుడు నియమించబడ్డారు?ఎలా ఉద్యోగిగా మారారు అనేది ఇప్పటికి ప్రశ్నార్థకంగా మారింది ? ఏ పని గురించైనా వెళితే మొదటగా ఫైలు ఈ ప్రైవేట్ వ్యక్తుల వద్దకే వెళు తుందని వారు ఓకే అంటే పనులు ప్రారంభమవుతాయని లేదంటే ఆఫీస్ చుట్టూ తిరగాల్సిందేనని పలువురు విమర్శిస్తున్నారు. ప్రతి పనికో రేట్ ఫిక్స్ చేసి పనులు చేస్తుంటారని నూతన మీటర్ కనెక్షన్ కొరకు వినియోగదారుడు సొంతంగా డిడి కట్టి ఆఫీస్ కి వెళ్తే మీటర్ మంజూరు చేయడానికి ఆలస్యం చేస్తారని మంజూరైనా తర్వాత మీటర్ ఇవ్వడానికి కొంత పైకం ఇవ్వాల్సిందేనని పలువురు ఆరోపిస్తున్నారు.అలాకాకుండా ప్రైవేట్ వ్యక్తులకు నగదు ముట్టచెపితే పనులు చక చకా పూర్తి చేసి ఒక్కరోజులోనే మంజూరు చేస్తారని ఆరోపణలున్నాయి. లైన్ ఎస్టిమేషన్ వేయాలంటే ఇక చెప్పాల్సిన అవసరం లేదు ఇలా చెప్పుకుంటూ పోతే మామూళ్లకు కేంద్రంగా విద్యుత్ శాఖ భువనగిరి పట్టణ ఏఈ కార్యాలయం మారిందని ఆరోపణలు గుప్పుమంటున్నాయి.



రూ.10వేలిస్తేనే కనెక్షన్

విద్యుత్ శాఖలో కొంత మంది అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది వసూళ్లకు అడ్డూ అదుపులేకుండా పోయిందని.ఎవరి స్థాయికి తగ్గట్టు వారు అందినకాడికి దోచుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.నూతనంగా ఇళ్లు నిర్మించే వారు కనెక్షన్ తీసుకోవాలంటే కనీసం రూ.10 వేలు ముట్టచెప్పాలిందేనని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు.ఇక ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే రూ.20 వేల నుంచి రూ.30 వేలు ఇచ్చుకోవాలని కనెక్షన్ కు దరఖాస్తు అనంతరం ఎస్టిమేషన్ మొదలుకుని విద్యుత్ సామగ్రి అందించడం,లైన్లు వేయడం ఇలా ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు వరకు పైసలు ఇచ్చుకోవాల్సిందేనని ఆరోపిస్తున్నారు.అంతే కాకుండా లైన్ మార్చాలన్నా, స్తంభాల మార్పు ఇలా ప్రతి పనికి పైసలివ్వందేనని లేకపోతే పనులు జరగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎవరు ఎక్కువ సొమ్ము ముట్టచెబితే వారికి సంబంధించిన పనులకు ప్రాధాన్యం ఇస్తున్నార్న విమర్శలు ఉన్నాయి.అందులో ఎలాంటి అడ్డంకులు, నిబంధనలు ఉన్నా వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా పనులు చేసేస్తున్నారని డబ్బులు ఇవ్వని వారి పరిస్థితి మాత్రం చెప్పనవసరం లేదనే ఆరోపణలున్నాయి.ఏదేమైనా భువనగిరి విద్యుత్ శాఖా మాత్రం అవినీతిమయంగా మారిందని,సామాన్యులు ఏదైనా పని నిమ్మితం కార్యాలయానికి వెళ్లాలన్న జంకే పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు అవినీతి అధికారులపైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

నవతెలంగాణ-నల్లగొండ

సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు,యూనిఫాం, మధ్యాహ్న భోజన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఇటువంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని నందికొండ మున్సిపల్ చైర్‌ఫర్సన్ అన్నపూర్ణ అన్నారు. బుధవారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని శ్రీ వేమూరు అభిరామేశ్వర రావు ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో ఆమె పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పాఠానికి రెండు భాషల్లో ముద్రించడంతో విద్యార్థుల్లో విజ్ఞానం పెరుగుతుందన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు పుస్తకాల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి,ఐదవ వార్డ్ కౌన్సిలర్ రమేష్ జి.ప్రధానోపాధ్యాయులు శేషు,ఉపాధ్యాయులు రాజాబాబు, ధనమ్మపిఈటి లక్ష్మి,పిడి విమల,రమ్య,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ శ్రీదేవి పాల్గొన్నారు.

నేతన్నలను ఆదుకోండి

- చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకట్‌నర్సు

నవతెలంగాణ-మోత్కూర్

పనులు లేక, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేతన్నలను ఆదుకోవాలని, ప్రభుత్వం స్పందించకుంటే, చేనేత కార్మికుల పోరాటం తప్పదని, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు.చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో, బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేతన్నలకు ఎంతో కొంత ఆసరాగా ఉన్న, చేనేతకు చేయుత, చేనేత మిత్ర, చేనేత బీమా పథకాలను కొనసాగించాలని కోరారు. గత డిసెంబర్ నుండి ఈ పథకాల అమలు నిలిచి పోయాయన్నారు. వెంటనే నిధులను విడుదల చేసి యథావిధిగా ఈ పథకాలను అమలు చేయాలన్నారు. చేనేత బట్టలపై, ముడిసరుకులపై జీఎస్టీ పేరుతో పన్నులు వేసి మోడీ ప్రభుత్వం చేనేతరంగాన్ని నిర్వీర్యం చేస్తే రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లుగా చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించ్చారు.నేసిన బట్టలు అమ్మకాలు లేక, చేయడానికి పనులులేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న చేనేత కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్ల నాందేవ్, చింతకింది సోమరాజు, పారిపల్లి నాగరాజు, జెల్ల సుదర్శన్, జెల్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



నాలుగు లేబర్‌కోడ్‌లను అమలుచేస్తామనే ప్రకటనను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-రాజపేట

కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామనే ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ డిమాండ్‌చేశారు.ఈనెల 20 నుంచి 25 వరకు 4 లేబర్ కోడ్ లను అమలు ప్రకటనను ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ నిరసనలు, కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం నాడు యాదగిరిగుట్ట మండలం మల్లా పురం, రాజా పేట మండల కేంద్రంలో హమాలీ కార్మికులు కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు శ్రీశైలం,జిల్లా ఉపాధ్యక్షులు మాటూరి లాలయ్య, మల్లా పురం హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బరిగే మదార్,హమాలీ యూనియన్ నాయకులు బుగ్గ నర్సింహులు, మోటే శ్రీశైలం నిమ్మల నాగరాజు బచ్చల నరసింహులు, బైకని భిక్షపతి, బొడ్డుపల్లి రాజు, పుచ్చుల శంకర్, బండి సిద్ధులు, కాకల్ల ఉపేందర్, బుగ్గ కొమరయ్య, కొజిగ వీరయ్య, పుర్మ నరసింహులు, బరిగే ఆంజనేయులు, దేవరుప్పుల నరసింహులు, మోటే రవి, పుచ్చుల సహదేవ్ పుచ్చుల లక్ష్మీనారాయణ, ఎర్ర ఐలయ్య, భావండ్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను తిరగరాసేది యువ కమ్యూనిస్టులే

- ఓయూ ప్రొఫెసర్ చింతకింది ఖాశీం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

చరిత్రను తిరగరాసేది యువ కమ్యునిస్టులేనని ఓయు ప్రొఫెసర్ చింతకింది ఖాశీం అన్నారు.దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులలో భాగంగా బుధవారం రెండవరోజు సేషన్ ముఖ్య అతిథిగా ఆయన హాజరై కులం,మతం ,వర్గం ,వర్గ పోరాటాలు ,సామాజిక న్యాయం అనే సబ్జెక్టు పై సుదీర్ఘమైన అంశంపై మాట్లాడారు.భారత దేశంలో దోపిడీ వర్గం, దోపిడీకి గురయ్యే వర్గాల మధ్య పరిపాలన సాగుతుందన్నారు.ఇందులో తరతరాల వర్గం నుండి దళితవర్గం అణిచివేతకు గురైతు అనేకరకాలుగా అసమానతలకు, అవమానాలకు హత్యలకు, మానభంగాలకు అత్యాచారాలకు గురైతున్న వారందర్ని చేరదీసి సమనత్వం కోసం పోరాడింది కమ్యూనిస్టు పార్టీ అన్నారు.వారికి అండగా ఎర్రజెండా పార్టీ నిలిచిందన్నారు.రష్యాలో కమ్యూనిస్టు పార్టీ 70 ఏండ్లు పరిపాలించి అక్కడ ఎలాంటి వర్గ పోరాటాలు లేకుండా అక్కడి ప్రజలందరూ సమానులేనని సమాన హక్కులు కల్గించిందన్నారు.అక్కడి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని ఈ దేశంలో సీపీఐ అధికారం దిశగా తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టికృషితో పోరాడాలన్నారు.అంబేద్కర్ మన దేశంలో అనేక అవమానాలు, ఇబ్బందులకు గురిచేసిన ఎదుర్కొని ధైర్యంతో ఉన్నత చదువులు చదివి అమెరికా లాంటి అగ్రదేశాలకు వెళ్ళినప్పుడు అక్కడివారితో ఉన్న సంబంధాలు చూసి అక్కడి వారు తనపై చూపించే అభిమానాన్ని చూసి చలించిపోయాడన్నారు. మన దేశంలో కులం నాకు అడ్డు వచ్చేది, కానీ అగ్ర దేశాలలో నేను చదివిన ఉన్నత చదువులు చదివిన నన్ను గుర్తించి అగ్రదేశాల వారు అన్ని వర్గాల వారితో కూర్చోబెట్టుకొని కలిసి భోజనాలు చేసుకుంటూ సమిష్టి నిర్ణయాలతో నా సలహాలు తీసుకునేవారని గాంధీ గుర్తు చేశేవారన్నారు.భారత దేశంలో కూడా ఆ విధానాలు రావాలంటే ఇక్కడ కులమతాలకు అతీతంగా ముందుకు సాగేందుకు అన్ని వర్గాల వారికి సమ న్యాయం జరిపేందుకు రాజ్యాంగం రచించిన అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ,కార్ల్ మార్క్స్, లెనిన్ ఆశయ సాధనలో వారిని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరుపాక అనిల్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఏశాల అశోక్, చెక్క వెంకటేష్, బబ్బూరి శ్రీధర్, లక్ష్మీపతి,లావణ్య యేసు రత్నం, తాళ్లపల్లి లక్ష్మణ్, రాజారత్నం,రత్నకుమారి, జై కుమారస్వామి,గోరేటి రాములు, కాశపాక దయాకర్, ఎల్లంకి మహేష్, ఉప్పుల శాంతికుమార్,పేరబోయిన బంగారు,ఆరే పుష్ప, మద్దూరి భాగ్య, మునికుంట్ల నర్సమ్మ ఇంజా హేమలత, సూరారం జానీ పాల్గొన్నారు.



సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహనా కార్యక్రమం

- జూలై3వరకు అవగాహనా కార్యక్రమాలు
- గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ప్రియాంక

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రపంచ సికిల్ సెల్ డే ను పురస్కరించుకొని బుధవారం సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సికిల్ సెల్ అనేమియా వ్యాధిని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆరోగ్య విభాగం జాతీయ సికిల్ సెల్ అనిమీయా ఎలిమిషన్ మిషన్‌ను ప్రారంభించింది. ఈ మిషన్ ద్వారా 2047 వరకు సికిల్ సెల్ అనీమియా వ్యాధిని నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంట్లో భాగంగానే నేడు ప్రపంచ సికిల్ సెల్ రోజును పురస్కరించుకొని నల్గొండ జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా శిశు సంక్షేమ శాఖ ల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సికిల్ సెల్ అనిమియా వ్యాధి పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ప్రియాంక తెలిపారు. జూలై 3 వరకు అవగాహన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు సికిల్ సెల్ వ్యాధి అనేది ఒక జన్యు కారక వ్యాధి దీని వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తి చేసే జన్యువులు లోప భూయిష్టంగా ఉంటాయని, సాధారణ రక్త కణాల కంటే సికిల్ కణాలు మందంగా ఉంటాయని, తద్వారా శరీరంలోని వివిధ అవయవాలకు రక్త సరఫరాను సక్రమంగా జరగనివ్వక పోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ అనీమియా (రక్తహీనత) అనేది వివిధ రూపాల్లో ఉంటుందని ఐరన్ లోపం వల్ల వచ్చే అనీమియా, బి- 12 లోపం వల్ల వచ్చే అనీమియా, ఏ ప్లాస్టిక్ అనీమియా, తల సేమియా గా ఉంటుందని తెలిపారు. కానీ సికిల్ సెల్ అనీమియా అనేది సైలెంట్ కిల్లర్ గా ఉంటుందని దీనిని గుర్తించి చికిత్స తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఆర్ సి ఓ సుధాకర్, ఐసిడిఎస్ పీడీ సక్కుబాయి, గిరిజన సంక్షేమ శాఖ ఏవో జాఫర్,ఏఎన్ఎం లు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



కలెక్టర్‌ను కలిసిన న్యాయశాఖ ఉద్యోగులు



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సి.నారాయణరెడ్డిని బుధవారం నల్లగొండ జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సి.నారాయణ రెడ్డి గారు గతంలో నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ గా పని చేసి ఇపుడు జిల్లా కలెక్టర్ గా రావడం సంతోషకరం అని జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాతంగి వీరబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాగర్ రెడ్డి, లతీఫ్ వంశీ,గిరి, జంగయ్యసరస్వతి, మతిన్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి, దామోదర చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ- నకిరేకల్

తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టీవీవీపీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీవిపి జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

పథకాల అమలు గ్రామస్థాయి నుండే జరగాలి

- అధికారులు ప్రజలకు అవసరమైన పనులనే చేయాలి
- అనధికారికంగా విధులకు గైర్హాజరైతే సస్పెండ్ చేస్తాం
- ప్రజాసంఘాలు.. మీడియాను పరిగణనలోకి తీసుకొని ముందుకు
- కలెక్టర్ నారాయణరెడ్డి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

గ్రామస్థాయి నుండే ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు కావాల్సిన అవసరముందని, ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామస్థాయిలో సేవలు అందించాలని కలెక్టర్ సి. నారాయణరెడ్డి సూచించారు. బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులతో వచ్చే సోమవారం నుండి నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమం, వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థాయిలో విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి హామీ, ప్రజా పాలన తదితర అన్ని పథకాలు సరైన విధంగా లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత గ్రామ, మండల స్థాయి టీములపై ఉందన్నారు. అభివృద్ధి పథకాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి పథకం కింద టార్గెట్ తో పాటు, పెండింగ్ లబ్ధిదారులు, వారి జాబితాను ప్రత్యేకంగా రూపొందించాలన్నారు. మండల స్థాయి టీములు గ్రామ స్థాయి టీములను పర్యవేక్షించాలని, రాబోయే రోజుల్లో ఆయా పథకాల వారీగా సమీక్షించనునన్నట్టు తెలిపారు. గ్రామాల్లో శానిటేషన్, విద్య సక్రమంగా నడిచేలా చూడడం, అంగన్వాడి ద్వారా పౌష్టికాహారం అందించడం, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందించే సేవలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం, ఇతర విషయాలు, ఉపాధి హామీ పనులు,విద్యుత్ సమస్యలు, వంటి అంశాలపై సంతృప్తికరంగా పనిచేయాలన్నారు. మున్సిపాలిటీలలో సైతం ఈ విధంగా పనిచేయాల్సిన అవసరముందన్నారు. ఉద్యోగులు ఎవరైనా అనధికారికంగా విధులకు గైర్హాజరైతే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రజాప్రతినిధులను కలుపుకొని కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజా సంఘాలు, మీడియాను సైతం పరిగణనలో తీసుకుని ముందుకు వెళ్లాలని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులను చేపట్టడం జరిగిందని ఈ పనులపై శుక్రవారం నుండి ప్రతిరోజు ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్లతో సమీక్షిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని సస్యశ్యామలం చేస్తాం

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-చింతలపాలెం

మండలాన్ని సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో బుధవారం రూ.20 కోట్లతో వ్యయంతో ఎన్ఎచ్ 9 కొత్త డబల్ రోడ్డు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. నూతనంగా ప్రతిపాదన చేసిన రెండవ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌పై రైతులతో చర్చాకార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఎన్ఎచ్9 రోడ్డు 0/0 నుండి 20/300 వరకు మెరుగులు దిద్దుబాటు, అదేవిధంగా కొత్త రోడ్డును నాలుగు నెలల్లో పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే 10,233 ఎకరాలు సాగు చేసేందుకు కొత్త లిఫ్ట్ ప్రతిపాదన చేశారని అన్నారు. ఈ ఆయకట్టుని సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపై మొండి వైఖరి, కృష్ణా జలాలపై నిర్లక్ష్యం వహించిందని అన్నారు. ఈ ప్రభుత్వంలో అభివృద్ధి ఉరకలు పెట్టించడం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంటు సభ్యులు రఘువీరారెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రియాంక, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ప్రతి రోజు ఫిర్యాదులు స్వీకరణ

- మున్సిపల్ కమిషనర్ యూసుఫ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి రోజు ఫిర్యాదులు స్వీకరిస్తామని, అదేవిధంగా ప్రతి సోమవారం ప్రజావాణిలో కూడా స్వీకరిస్తామని స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుల స్వీకరణకు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి ఇద్దరు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి టీఎస్ పాస్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుని అనుమతి పొందవచ్చన్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆస్తి మార్పిడి తదితర పనులకు మధ్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా దరఖాస్తు చేసుకోవాలని, నిర్ణీత గడువులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. అక్రమ నిర్మాణాలు జరిగితే ఫిర్యాదు చేయాలని వెంటనే చర్యలు తీసుకుంటామని, వాటిపై వంద శాతం ఆస్తి పన్ను విధిస్తామని ఆయన చెప్పారు. ప్రజాపాలన కింద గురువారం నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమావేశంలో మునిసిపల్ ఇంజనీర్ వెంకన్న, టీపీఓ సోమయ్య, రెవెన్యూ ఆఫీసర్ టీ.కళ్యాణి, అకౌంటెంట్ డి. కళ్యాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా టీఎంసి బక్కయ్య, జెఎఓ ధనుంజయ, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, జూనియర్ అసిస్టెంట్ దయాకర్ రెడ్డి, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలు పాల్గొన్నారు.

మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

- ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-రాజపేట

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఎంపీపీ గోపగాని బాలమణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.సభ ప్రారంభం కాగానే ఎంపీటీసీలు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.కొంతమంది అధికారుల తీరుపై ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ. ప్రజా ప్రతినిధులు ఎన్నికల అప్పుడే రాజకీయాలు చేయాలని ఎన్నికల ఎన్నికలయ్యాక గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రాజపేట మండలాన్ని దత్తత తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గంలో మొదటి స్థానంలో ఉండేలాచేస్తానని అన్నారు. నేను ప్రజా నాయకుడిని కాదని ప్రజా సేవకుడినని అన్నారు. ప్రజల సమస్యల విషయంలో ఎవరు అలసత్వం వహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మండలంలో ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామని పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.సమావేశంలో వైస్ ఎంపీపీ,జెడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్,ఎంపీడీవో నాగవేణి,తహసీల్దార్ దామోదర్,సీఐ కొండల్‌రావు,ఎస్సై సుధాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్ హరితాదేవి,ఎంపీఓ దినాకర్, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయునిగా మంద సోమరాజు సేవలు ప్రశంసనీయం

- ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉపాధ్యాయుడిగా మంద సోమరాజు సేవలు ప్రశంసనీయమని,ఎమ్మెల్యే అయిన నిత్య విద్యార్థినేనని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలకేంద్రంలో బుధవారం కేంద్రంలోని ప్రకాష్‌గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన మంద సోమరాజు ఉద్యోగ విరమణ అభినందన సభ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడారు. పదవులు పొందడానికి కారణం చదువు చెప్పిన విద్యార్థులేనని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పీఆర్టీయూ సంఘం సమస్యలు పరిష్కరిస్తామన్నారు.రాష్ట్రం అధికారంలోకి రావడానికి ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, అందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం పలుసంఘాల నాయకులు సోమరాజు దంపతులను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి,ఎమ్మెల్సీ నరోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రవీందర్, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు శ్రీ పాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు, జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, ఎస్.సూర్యనారాయణ , శ్యామ సుందరి, పడిగల రాములు, యోగేశ్వరరావు,ఎండి ఖాజాఅలి, కాంతారావు, సుదర్శన్, తిరుపతి ,బాబా,మున్సిపల్ చైర్మెన్‌శంకరయ్య ఎంఈఓ కృష్ణ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎజాస్ ,మండల యువజన విభాగం అధ్యక్షులు ఉటుకూరి సురేష్, నాయకులు పేరపు సిద్ధులు, లగ్గాని కుమార్ ,భీమ గాని శ్రీనివాస్, తండా నవీన్, కోటగిరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పాలకవర్గం అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ చేనేత సహకారసంఘం పాలకవర్గం చేసిన అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు చౌటుప్పల్ చేనేత సహకారసంఘం పారిశ్రామికులు గోశిక స్వామి, భిక్షపతి, గుర్రం నర్సింహా, వనం ధనుంజయ, కూరపాటి రమేశ్, గోశిక నర్సింహా వినతిపత్రం అందజేశారు. చౌటుప్పల్ చేనేత సహకారసంఘం పాలకవర్గం 11 సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతూ ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని తెలిపారు. సంఘం పారిశ్రామికులపై దయతలచి తక్షణమే సంఘం పాలకవర్గాన్ని రద్దుచేసి, తమకు న్యాయం చేయాలని మంత్రిని కోరారు.

జన్మదిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన మంత్రి



నవతెలంగాణ హుజూర్‌నగర్ టౌన్

రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి జన్మది నాన్ని పురస్కరిం చుకొని నవ తెలంగాణ దినపత్రిక ఆధ్వర్యంలో ప్రచురితమైన ప్రత్యేక సంచికను హుజూర్‌నగర్‌లో ఆవిష్కరించారు. బుధవారం స్థానికంగా జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి నల్గొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డిలు ఈ మేరకు ప్రత్యేక సంచికను ప్రారంభించారు. ఈనెల 20న మంత్రి ఉత్తమ్ జన్మదినం కావడంతో ఆయన జీవిత విశేషాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని వివరిస్తూ ప్రత్యేక సంచిక వెలువడింది. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రీజినల్ మేనేజర్ పుప్పాల మట్టయ్య, నియోజకవర్గ ఇంచార్జ్ పల్లె వెంకట్ రెడ్డి, విలేకరులు దయాకర్ రెడ్డి, రాతికింది రాంబాబు, ఎల్లావుల వెంకటేష్, ఏడివిటీ డివిజన్ ఇంచార్జ్ ఉల్లోజు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిఉన్న ఇంట్లో చోరీ

- రెండు తులాల బంగారం, టీవీ, ఫోన్ అపహరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడిన ఘటన మండల పరిధిలోని తొండ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తొండ గ్రామానికి చెందిన గొడుగు యాకస్వామి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన నేమురు కొమ్ముల రామ్మోహన్ రావు అనే వ్యక్తి నిమ్మతోట కౌలుకి తీసుకొని తోటలో ఉన్న రూమ్‌లో నివసిస్తున్నాడు. మంగళవారం రాత్రి రూమ్‌కి తాళం వేసి తొండలో గల సొంత ఇంటికి వెళ్లి బుధవారం ఉదయం 6 గంటలకు వచ్చి చూసేసరికి తాళం పగల గొట్టి రెండు తులాలు బంగారం మరియు సాంసంగ్ ఫోన్, టీవీ పోయినట్టుగా గుర్తించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సత్యనారాయణ తెలిపినారు.

రాహుల్‌గాంధీ జన్మదిన వేడుల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ప్రస్తుత పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మందుల సామేలు పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజ్ నరేష్ , యువజన కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ నాయకులు, మహిళ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి చేయాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి



నవతెలంగాణ-మునగాల

మండల అభివృద్ధికి అధికారులు తమవంతు కృషి చేయాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎలకా బిందు నరేందర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిధుల మంజూరు విషయంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.గ్రామాల్లో పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వర్షాకాలంలో దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఉన్న మౌలిక సమస్యలను పంచాయతీ కార్యదర్శులు గుర్తించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యవేక్షణ చేసి సమస్యలను తెలుసుకోవాలన్నారు. అంతకు ముందు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొక్కిరేణి సింగిల్ విండో చైర్మెన్ చందా చంద్రయ్య మాట్లాడుతూ చెరువుల ఆక్రమణను అరికట్టాలని సభదృష్టికి తెచ్చారు. ఇప్పటికే గణపవరం చెర్వు సగానికి పైగా ఆక్రమణనకు గురైందని చెప్పారు. చెర్వులు ఆక్రమణకు గురౌతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉపాధి హామీ కూలీలకు పార గడ్డపారలు పనులు చేసేచోట మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. జాతీయ రహదారి వెంట వున్న గ్రామాల్లో సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన14 మంది లబ్ది దారులకు 15 లక్షల విలువైన కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సమావేశంలో మునగాల జెడ్పీటీసీ సభ్యులు దేశిరెడ్డి జ్యోతి, స్టాలిన్ రెడ్డి, వైస్ ఎంపిపి కొలి శెట్టి బుచ్చిపాపయ్య, తాహశీల్దారు వలిగొండ ఆంజనేయులు,ఎం పిడిఓ రమేష్ దీన్ దయాళ్, ఆర్ఐ రాధారెడ్డి, వ్యవసాయ అధికారి బాణోత్ అనిల్ కుమార్, మునగాల ఎంపిటిసిలు ఉప్పుల రజిత జానికి రెడ్డి, కాసర్ల కల్పన శ్రీనివాస్ పాల్గొన్నారు.

తొట్ల మల్సూరు జీవిత పోరాట పుస్తకావిష్కరణ కరపత్రం విడుదల




నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలోని చౌరస్తాలో బుధవారం తొట్ల మల్సూరు జీవిత పోరాటం పుస్తక ఆవిష్కరణ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ సాయుధ రైతాంగా పోరాట యోధుడు కల్లుగీత కార్మిక సంఘం నేత తొట్ల మల్సూర్ జీవిత పోరాటపై పుస్తకం ఆవిష్కరణ జూన్ 23న ఉదయం 11 గంటలకు సాయిరాం ఫంక్షన్ హాల్లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. తొట్ల మల్సూర్ నాడు నైజాం రజాకారులకు వ్యతిరేకంగా దొరల భూస్వాములకు వ్యతిరేకంగా కూలీలకు కూలి పెరగాలని గీసే వాడిదే చెట్టు దున్నేవాడిదే భూమి వెట్టి చాకిరి నుండి పేద ప్రజల విముక్తి చేయడం కోసం ఎర్రజెండా తమ భుజస్కంధాలపై మోస్తూ ఆనాడు కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం పోరిల్ల దాసు, బొద్దుగంగులు వీర్ ఆధ్వర్యంలో వీరా ఆధ్వర్యంలో వీరోచితమైన పోరాటాలు నిర్వహించిన చరిత్ర కామ్రేడ్ తొట్లకు ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, జీఎంపీఎస్ సూర్యాపేట అధ్యక్షులు కడెం లింగయ్య, ఎల్లంల యాదగిరి, కడారి లింగయ్య, నిర్మల యాదయ్య, పానుగంటి శీను, పనిమటిరెడ్డి నాగేషు, తిరుపాల సోమయ్య, పులిమామిడి భిక్షం, మూల సత్తయ్య, చింత గింజ సోమయ్య, తీప్పిరాల సోమయ్య పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే



నవతెలంగాణ-చౌటుప్పల్

ధరణిలోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జికలెక్టర్ హనుమంతు కె.జెండగే రెవెన్యూ అధికారులను ఆదేశిం చారు. బుధవారం చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా ధరణి పెండింగ్ దరఖాస్తులను సమీక్షిస్తూ ధరని మాడ్యుల్‌కు సంబంధించి పౌతీ కేసులు, కోర్టు కేసు ఇంటిమేషన్‌లు, మ్యుటేషన్లు తదితర ధరణి దరఖాస్తులన్నింటిని జాగ్రత్తగా పరిశీలించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఆయన వెంట ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

26న మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చిట్యాల టౌన్

చిట్యాల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 26 ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తామని ఎంపీడీఓ ఎస్‌పి జయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సభ్యులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.